# నినాదం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం
10 జూలై 2024

తెలంగాణ ప్రాంతీయం




# 10 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యం

**-వ్యవసాయ,సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**ఖమ్మం జులై 09, ( నినాదం న్యూస్ ):**
పది లక్షల ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యం అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మరియు మార్కెటింగ్ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం నాడు సీతారామ ఎత్తిపోతల పథకంలో భాగంగా ములకలపల్లి మండలం పూసగూడెం పంప్ హౌస్‌ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మరియు మార్కెటింగ్ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐటీడీఏ పీవో రాహుల్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు పంపు హౌస్ లో చేపట్టిన పనుల వివరాలను మ్యాప్ ద్వారా మంత్రికి వివరించారు. ట్రైలర్ కు సిద్ధంగా ఉన్న మోటార్లను మంత్రి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పంపు హౌస్ లో ఏర్పాటు చేసిన మోటర్లు చైనా షాంగై కంపెనీ రూపొందించినవని, చైనా నుండి ఆ కంపెనీ ఇంజనీర్లు రావాల్సి ఉందని వచ్చిన అనంతరం పంప్ హౌస్ యొక్క ట్రైలర్ నిర్వహిస్తామని తెలిపారు. అతి త్వరలో చైనా ఇంజనీర్లు రావడానికి భారత ప్రభుత్వం చైనా ప్రభుత్వంతో సంప్రదింపులు జరుగుతున్నదని తెలిపారు. పంపు హౌస్ లో ఇరిగేషన్, ఎలక్ట్రికల్ పనులు అన్ని పూర్తి అయినవి తెలిపారు. మోటర్లు చైనా వి అయినందువలన వారి ఇంజనీర్ ల సమక్షంలో ట్రయల్ రన్ పూర్తి చేసుకొని, ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆగస్టు నెలలో గోదావరి జలాలను ఏన్కూరు లింకు కెనాల్ ద్వారా వైరా రిజర్వాయర్ కు తరలించడం అనేది రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి మరియు ఇరిగేషన్ మంత్రి యొక్క కోరిక అని ఆయన అన్నారు. కృష్ణా జలాలు అనుకున్న సమయంలో శ్రీశైలం మరియు నాగార్జునసాగర్ కు రాకపోయినా వైరా ప్రాజెక్టు, సాగర్ ప్రాజెక్ట్ చుట్టూ ఉన్న ఆయకట్టుతోపాటు మధ్యలో ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులన్నింటికీ గోదావరి జలాలను పంపించాలనేది రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశం అని తెలిపారు. ఈ పంప్ హౌస్ లో పంపులు బిగించి నాలుగు సంవత్సరాలు పూర్తయినందువల న ఈ సంవత్సరం తప్పనిసరిగా ట్రయల్ రన్ పూర్తి చేయకపోతే పంపులకు కూడా ప్రమాదం ఉన్నదని నిపుణులు సూచించారని తెలిపారు. ట్రైలర్ త్వరితగతిన పూర్తి చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. జూలూరుపాడు టర్నల్ పూర్తి అయ్యే లోపు గోదావరి జలాలను వాడుకుంటూ పంప్ హౌస్ లను వినియోగంలోకి తీసుకురావాలని, అలాగే ఈ పంపులు చెడిపోకుండా చూసుకునే బాధ్యత కూడా రాష్ట్ర ప్రభుత్వం మీద ఉన్నదని ఆయన తెలిపారు. ఏన్కూరు టర్నల్, లింక్ కెనాల్ ను అత్యవసర ప్రాతిపదిక పైన ముఖ్యమంత్రి అనుమతితో ఈ నెలలో పూర్తి చేయబోతున్నామని తెలిపారు. టర్నల్ వరకు -మిగతా 2లో



# చల్లంగా చూడు .. సీత్లా యాడి

**- ఘనంగా సీత్లా పండుగ**
**- గిరిజన తండాలలో సంబరాలు**





**కారేపల్లి, జూలై 09 (నినాదం న్యూస్):**
వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని,పశువులు బాగుండాలని, ప్రజలందరూ క్షేమంగా ఉండాలని గిరిజన బంజారాలు ప్రతియేట నిర్వహించే సాంప్రదాయ పండుగ సీత్లా (దాటోడీ) పండుగ. కారేపల్లి మండల కేంద్రంతో పాటు నలబ్బే ఒకటి గ్రామ పంచాయతీలో ఉన్న గిరిజన లంబాడా తండాలలో మంగళవారం సీత్లా పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గిరిజనులు పశువు రక్షణ కోసం వర్షాలు వసంతకాలంలో కురిసిన వర్షానికి పంటలు బాగా పండాలని ప్రాచీన కాలం నుంచి జరుపుకునే పండగ సీత్ల పండుగ. ఈ వేడుకకు గోర్ బంజారా లు ప్రత్యేక భక్తి శ్రద్ధలతో జరుపుతారు. వర్షాకాలం ప్రారంభం కాలంలో పెద్ద పూసల కార్తీ గిరిజన తండాల్లో సీత్ల పండుగ బంజారా సోదరులు ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారు. అన్ని గిరిజన తెగల్లోనూ ఈ పండుగ జరుపుకోవడం విశేషం. స్థానికంగా ఈ సీత్లా పండుగను దాటుడు పండగ, భవాని పండగ గా కూడా గిరిజనులు పిలుస్తారు. పశువుల పోషణకు మారుపేరైన గిరిజనులు పూర్వకాలం నుంచి వందల సంఖ్యలో పశు సంపదలను కలిగి ఉండేవారు. పశువులకు గడ్డి బాగా లభించే ప్రాంతాలను ఎంచుకొని తండలను ఏర్పాటు చేసుకొని గిరిజనులు అక్కడే జీవనం సాగించేవారు. గ్రామాలకు దూరంగా అడవులతో నివసించడంతో వాతావరణంలో మార్పులు వచ్చినప్పుడు పశువులు రోగలా బారిన పడేవి. వర్షాకాలం మొదలు కాగానే తండాలోని పశువుల వందల సంఖ్యలో మరణించేవి. జ్వరం, విరోచనాలు, కాళ్లు డెక్కలు చెడిపోవడం, నోరు చెడిపోయి మేత తినకుండా పోవడం వంటి లక్షణాలతో పశువుల ప్రాణాలు కోల్పోయాయి. ఈ జబ్బులను గిరిజనులు అప్పట్లో లాలి గాలిగుంట వ్యాధిగా పిలిచేవారు. గిరిజన పెద్దల కలలోకి వచ్చి సీత్లా మాత పశువు సంపద మరణిస్తూ బాధపడుతున్న తరుణంలో పూర్వం ఒక గిరిజన పెద్ద కలలోకి వచ్చి గిరిజనుల ఏడుగురు దేవతలతో చిన్నదైనా సీత్లా దేవత కనిపించి తనను పూజిస్తే పశువు సంపద దక్కుతుందని చెప్పడంతో -మిగతా 2లో

# బీదోడికి ప్రాణాపాయం

**- సాయం కోసం ఎదురుచూపు**
**- వైద్యానికి ఐదు లక్షల పైనే అవసరం**
**-స్పందిస్తున్న దాతలు**



**మునగాల,జులై 9 (నినాదం న్యూస్):**
రెక్కాడితే గానీ డొక్కాడని పేద కుటుంబానికి చెందిన యువకుడికి మాదాసు దిలీప్ (27) వైద్యం కోసం ఆర్థిక సాయం కోసం ఎదురు చూస్తున్నాడు. దిలీప్‌కు రెండు మూత్రపిండాలు చెడిపోయి, కాళ్లు చచ్చుబడిపోవడంతో పాటు, కామెర్లు కూడా సోకడంతో ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాడు. దాంతో వైద్యం చేయించుకునేందుకు డబ్బులు లేక ఆర్థిక సాయం కోసం ఎదురుచూస్తున్నాడు. మునగాల మండల పరిధిలోని బరాఖత్ గూడెం అంబేద్కర్ కాలనీకి చెందిన మాదాసు నాగయ్య ట్రైలర్, భాగ్యమ్మ కుమారుడు దిలీప్ పెయింటర్‌గా జీవనం సాగిస్తూ రోజువారీ కూలీతో జీవనం సాగిస్తున్నాడు. కుటుంబంలో ముగ్గురు పనిచేస్తేనే కుటుంబం గడిచే పరిస్థితి. ఇలా సాగుతున్న ఆ కుటుంబ జట్కా బండి ఒక్కసారిగా పీకల లోతు కష్టాల్లో కూరుకుపోయింది. వివరాల్లోకెళితే... ఆ కుటుంబంలో తండ్రి,తల్లి, ఇద్దరు కుమారులు రోజువారి కూలీలు... ఇలా రోజు వారి కూలి డబ్బులతో హ్యాపీగా నడుస్తున్న వారి కుటుంబంలో అనుకోని విధంగా విషాదఛాయలు అలుముకు న్నాయి. దిలీప్ రోజు వారి భాగంలో పెయింటింగ్ పనిచేస్తూ... గత పది రోజుల క్రితం తీవ్రంగా జ్వరం రావడంతో దగ్గర్లోని కోదాడ ప్రయివేట్ హాస్పటల్‌లో జాయిన్ అయ్యాడు. మూడురోజుల తర్వాత వివిధ రకాల పరీక్ష నిర్వహించిన డాక్టర్లు దిలీప్ కిడ్నిల్లో ఇన్ఫెక్షన్ ఉందని,అలాగే కామెర్లు కూడా సోకాయని వెంటనే అత్యాధునిక వైద్య సౌకర్యాల కోసం ఖమ్మంకు వెళ్లాలని సూచిం చడంతో దిలీప్ కుటుంబ సభ్యులు కోదాడ నుండి ఖమ్మంలోని ఎపెక్స్ హప్సటల్‌కి షిఫ్ట్ చేయడం జరిగింది. అక్కడ తిరిగి టెస్టులు చేశాక ఐసీయూ లోకి మార్చడం జరిగింది. -మిగతా 2లో

## వన మహోత్సవంలో అడ్లూరి

**ధర్మారం జులై 9 ( నినాదం న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 75వ వన మహోత్సవ కార్యక్రమాన్ని ధర్మారం మండల కేంద్రంలో మంగళవారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్- పాల్గొనీ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నందుకు చాలా ఆనందంగా ఉందని,ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, నాటిన మొక్కలను అలాగే వదిలేయకుండా వాటిని పెంచే బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని అన్నారు. మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగాతీసుకుందని,అధికారులు కూడా నాటిన మొక్కలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కాదే సూర్య నారాయణ బద్దం అజయ్ పాల్ రెడ్డి, రాజేశం గౌడ్, గంధం మహిపాల్, అధికారులు తాసిల్దార్ రజిత ఫారెస్ట్ అధికారి స్వాతి, పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్ బాబు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






## ప్రభుత్వ పథకాలను పూర్తిచేయడంపై దృష్టి సారించాలి

**- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి**

**ఖమ్మం, జూలై 9, ( నినాదం న్యూస్ ):**
ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి వివిధ ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఖమ్మం కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, అదనపు కలెక్టర్‌లు డి. మధుసూదన్ నాయక్, సన్యాసయ్య లతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. వన మహోత్సవం, ప్రజాపాలన సహాయ కేంద్రాల నిర్వహణ, మహిళా శక్తి, అమ్మ ఆదర్శ పాఠశాల -మిగతా 2లో




# ప్రభుత్వ పథకాలను పూర్తిచేయడంపై దృష్టి సారించాలి

(మొదటిపేజీ తరువాయి..)

కమిటీ పనులు, వానా కాలం పంటల సాగు, సీజనల్ వ్యాధుల నియంత్రణ, ప్రభుత్వ పాఠశాలలో ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాల పంపిణీ, పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారం, ఉద్యోగుల సాధారణ బదిలీలు వంటి పలు అంశాలను సీఎస్ సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, వన మహోత్సవం కార్యక్రమం క్రింద నిర్దేశించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటే ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. జిల్లాలలో పల్లె ప్రకృతి వనాలు, అర్బన్ పార్క్ లలో మొక్కల పెంపకంపై ప్రత్యేక దృష్టి సారించాలని, గతంలో నాటిన మొక్కలలో చనిపోయిన మొక్కలను రిప్లేస్ చేయాలని అన్నారు. ఇంటింటికి పంపిణీ చేసే మొక్కల పెంపకం, వాటి సంరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, క్యాంటీన్లు, మీ సేవా కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేయు నూతన మీ సేవా కేంద్రాలలో వీలైనంత మేర మహిళా సంఘాల సభ్యులచే ఏర్పాటు చేయాలని, ఆసక్తి, అర్హత గల మహిళల గుర్తింపు, వారికి శిక్షణ, బ్యాంకు లింకేజ్ రుణం వంటి అంశాలను ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలని సిఎస్ అన్నారు. జిల్లాలో ప్రముఖమైన ప్రదేశాలలో మహిళా సంఘాలచే అమ్మ క్యాంటీన్ లను ఏర్పాటు చేయాలని, మహిళా శక్తి క్రింద ఇతర వినూత్న కార్యక్రమాలను అమలు చేసేందుకు సలహాలు, సూచనలు ఉంటే ప్రభుత్వానికి అందజేయాలని సిఎస్ తెలిపారు. స్వశక్తి మహిళా సంఘాలకు అందించే రుణ లక్ష్యాలను పూర్తి చేయాలని, ఆ రుణాలతో మహిళలు స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేసుకునే విధంగా అవసరమైన కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి చివరి దశ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సీఎస్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి విద్యార్థికి రెండవ జత ఏక రూప దుస్తులు, పాఠ్య పుస్తకాలను పంపిణీ పూర్తి చేయాలని అన్నారు. వానాకాలం ప్రారంభమై వర్షాలు పడుతున్న నేపథ్యంలో పంటల సాగు పెరుగుతుందని, రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు సమృద్ధిగా అందుబాటులో ఉండే విధంగా చూడాలని అన్నారు. విత్తనాల లభ్యత అంశాన్ని కలెక్టర్ ప్రత్యక్షంగా పర్యవేక్షించాలని అన్నారు. రైతు భరోసా వర్క్ షాప్ లను పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు క్రాప్ బుకింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు కట్టు దిట్టమైన చర్యలు తీసుకోవాలని, డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా కేసుల వ్యాప్తి అరికట్టాలని, స్థానిక సంస్థల అధికారులు పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని గ్రామాలు, పట్టణాలలో రెగ్యులర్ గా ఫాగింగ్ నిర్వహించాలని, నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించాలని అన్నారు. పెండింగ్ ధరణి దరఖాస్తులను ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల బదిలీ ప్రక్రియ జిల్లా స్థాయిలో పారదర్శకంగా నిర్వహించాలని, ప్రభుత్వ ఉత్తర్వులు నిబంధనలు తూచ తప్పకుండా పాటించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, వన మహోత్సవం క్రింద జిల్లాలో మొక్కలు నాటుతున్నట్లు, నేషనల్ హైవే, కెనాల్ బండ్ ల వద్ద మొక్కలు నాటుటకు కార్యాచరణ చేసినట్లు తెలిపారు. పాఠశాలల్లో కిచెన్ గార్డెన్ల క్రింద జిల్లాలో 50 పాఠశాలలు గుర్తించి మొక్కలు నాటుతున్నట్లు తెలిపారు. వారంలోగా లక్ష్యం మేరకు మొక్కలు నాటడం పూర్తి చేయనున్నట్లు ఆయన అన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు పాఠశాలల విద్యార్థుల యూనిఫామ్ ల తర్వాత మాల్ లతో టై అప్ చేసి ఉపాధి కల్పించనున్నట్లు తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు వేగంగా పూర్తి చేస్తామన్నారు. జిల్లాలో సీజనల్ వ్యాధుల నియంత్రణ కు హాట్ స్పాట్ లు గుర్తించి ముందస్తుగా కట్టడి చేస్తున్నట్లు తెలిపారు. మందులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అందుబాటులో ఉంచినట్లు ఆయన అన్నారు. ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేసినట్లు ఆయన అన్నారు. బదిలీలు నిబంధనల మేరకు పారదర్శకంగా చేపట్టి పూర్తి చేస్తామన్నారు. ఈ సమావేశంలో జెడ్పి సిఇఓ ఎస్. వినోద్, సిపిఓ శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. మాలతి, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారిణి విజయలక్ష్మి, జిల్లా ఇర్రిగేషన్ అధికారి వెంకట్రాం, ఈఈ పిఆర్ వెంకట్ రెడ్డి, కలెక్టరేట్ ఏవో అరుణ తదితరులు పాల్గొన్నారు.

# చల్లంగా చూడు "సీత్లా" యాడి

(మొదటిపేజీ తరువాయి..)

అప్పటినుంచి గిరిజన తండాల్లో ఈ పండుగను జరుపుకోవాలని అనవాయితిగా వస్తోంది. సీత్ల దేవతలు పశువు సంపద రక్షణ కోసం గోర్ బంజారా లు ఏడుగురు దేవతలైన సీత్లా భవాని తో పాటు మారెమ్మ, తోల్జ, కంకాలీ, లాంగ్నీ, హింగ్లా, మంత్రాల్ లను పూజిస్తారు. వీరితో పాటు రక్షణగా ఉండే లుంకీడియాను సైతం ప్రేమతో పూజిస్తారు. సమస్త మాతృకులైన బ్రాహ్మణి, కౌమరి, మహేశ్వరి, పారాయి, నరసింహ వండరీలను సీత్లా దేవత పోలీ ఉండడం విశేషం.

**ఆకట్టుకునే పూజా విధానం..**

వర్షాకాల ప్రారంభంలో పునర్వాను పెద్దపుసాల కార్తిలో మంగళవారం సీత్లా మాతను గిరిజనులు కొలుస్తారు. అన్ని పండగ లా గుడిలో కాకుండా, తండకు దగ్గరలోని చెరువు ఒడ్డున ఈ పూజ చేస్తారు. ఒక చెట్టు పోదా దగ్గర రాళ్లతో తయారుచేసిన ఏడు ప్రతిమాలను ఒకే వరుసలో ప్రతిష్టించీ, ఏడుగురు ప్రతిమలా ముందుగా కొంత దూరంలో లుంకిడియా ప్రతిమను ఏర్పాటు చేస్తారు. గ్రామంలోని కన్నెపిల్లలు తేచ్చే వాసి నైవేద్యం, పూలు మామిడి ఆకులతో అలంకరిస్తారు. ఒకరోజు ముందే జొన్నలు, పప్పు ధాన్యాలు నానబెట్టిన (గుగ్గిలుగా) తయారుచేస్తారు. బెల్లంతో తయారుచేసిన పాయసం చేసి, ఒక సామాగ్రిలో పాయాసం,గుగ్గిలతో పాటు నిత్యం మన ఇంట్లో వాడుకునే (ఎండుమిర్చి, చింతపండు, ఉల్లిగడ్డలు) మొదలగునవి వస్తువులను కూడా అమ్మవార్ల ముందు సమర్పిస్తారు. దీనికి గిరిజనులు వాసిడో ప్రాచీన నైవేధ్యంగా చెబుతారు. వాసిడో కన్నెపిల్లలు సీత్లా భవాని నీ సమర్పించడం ఆనవాదిగా వస్తూ, యువత మేళా తాళాలతో నృత్యాలు చేస్తూ గొర్రెపోతులు, మేక, కోళ్లను బలిస్తారు. వాటి పేగులను దేవతల ప్రతిమల నుంచి లుంకీడియా ప్రతిమ వరకు పరుస్తారు. వాటి మీద నుంచి గిరిజనుల పశువులను దాటిస్తారు. దీనిని దాటుతూ పండగ గా పరిగణిస్తారు. ఈ పండుగ గిరిజన లంబాడ తండాలలో అంగరంగ వైభవంగా జరుపుకుం టారు.

## గిరిజనుల ప్రకృతి ఆరాధన సీత్లా పండుగ



**గరిడేపల్లి జూలై 09(నినాదం న్యూస్)**

సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గారకుంట తండ (తాళ్ల మల్కాపురం) పరిధి కట్టకొమ్ము తండాలలో సీత్లా పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో గారకుంటతండ వాస్తవ్యులు శీతల భవాని పూజారి లక్ష్మానాయక్, మీసాల సైదా, షాంపు, బాబు, రమేష్, సందీప్ సుధాకర్, వెంకటేష్, రాజు,బిక్షపతి,దశరథ్, జయరాం, జలంధర్, సుక్కోరామన్, లక్ష్మణ్, నాగరాజు,కట్టకొమ్ము తండ స్కూల్ ప్రధానో పాధ్యాయులు శివయ్య బాణోతు అంజయ్య, వెంకన్న, పాండు,వెంకన్న,జయరాం, రవి,రాజమ్మ,ఉష,పద్మ, భద్రమ్మ,లక్మి పాల్గొన్నారు.

# బీదోడికి ప్రాణాపాయం

(మొదటిపేజీ తరువాయి..)

అక్కడి డాక్టర్లు దిలీప్ రెండు కిడ్నీలు పూర్తిగా చెడిపోయాయని, కాళ్ళు చచ్చుబడిపోయాయని, కామెర్లు కూడా ఉన్నాయని,అతనికి ఐదు రొజుల్లో 12 ఇంజెక్షన్స్ ఇవ్వాలని ఒక్కో ఇంజెక్షన్ ఖరీదు రూ.19000 వేలు అవుతుందని చెప్పారు. ఇప్పటివరకు లక్ష ఇరవై వేలు ఖర్చు చేశారు. ఇంకా 4 లక్షలు అవుతుందని 90% రికవరీ అవుతుందని డాక్టర్లు హామీ ఇవ్వడంతో ట్రీట్మెంట్ స్టార్ట్ చేయడం జరిగింది. రెక్కాడితే కానీ డొక్కాడని బీద కుటుంబానికి చెందిన నాగయ్య కుటుంబ సభ్యులు వైద్య ఖర్చులకు సరైనంత పైకం లేక ఆర్థిక సాయం కోసం ఎదురుచూస్తూన్నారు. మృత్యువుతో పోరాటం సాగిస్తున్నాడు. దాతృ స్వభావం కలిగిన వారు, తమకు తోచిన ఆర్థిక సాయం చేయాలనుకునేవారు. మదాసు దిలీప్, అకౌంట్ నెంబర్ 73141963945 (ఏపీజీవీబీ మునగాల బ్రాంచ్) ఐఎఫ్సిఈ APGV 0006210 (లేదా) 8186824023 ఫోన్ పే, గూగుల్ పే ద్వారా సాయం అందించాలని కోరుతున్నారు. ఇప్పటికే ఆదుకోగలరు. ఇప్పటికే సామాజిక మాధ్యమాలలో మాదాసు దిలీప్ ఆరోగ్య పరిస్థితి పలువురు షేర్ చేయడంతో... విషయం తెలుసుకున్న దాతృ హృదయం కలిగిన కొంతమంది తమకు తోచిన పైకాన్ని పంపిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.



**స్పందిస్తున్న దాతలు**

బరాఖత్ గూడెం అంబేద్కర్ కాలనీ చెందిన మాదాసు దిలీప్ ఆరోగ్య పరిస్థితి వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకున్న సాయ గుణం కలిగిన వ్యక్తులు స్పందిస్తూ.... ఆర్థిక విరాళాన్ని ఇస్తూ.... దయాగుణాన్ని చాటుకుంటున్నారు. అదే బరాఖత్ గూడెం గ్రామానికి చెందిన చల్ల గురవయ్య 10,0000 రూపాయలు, ఎస్సీ కాలనీ వాసులు అందరు కలిసి 10,000 రూపాయలు, మునగాల మండల కేంద్రానికి చెందిన ప్రముఖ క్రైస్తవ సంస్థ పెనియోల్ వర్షిప్ సెంటర్ ఆర్గనైజేషన్ సంస్థ నిర్వాహకులు జె సుదర్శనం 25000 రూపాయలు, అదే గ్రామానికి చెందిన ఎన్నారై ఏనుగుల వెంకటేశ్వరరావు 20000 రూపాయలు అందించినట్లు, మా కుటుంబానికి సాయం అందించిన ప్రతి ఒక్కరికి మా కుటుంబం రుణపడి ఉంటుందని దిలీప్ సోదరుడు నినాదం న్యూస్‌కి తెలిపారు.

## చేతనైనంత సాయం చేద్దాం

**- ఓరుగంటి రవి,**
**సీనియర్ కాంగ్రెస్ నాయకులు, బరాఖత్ గూడెం**



మాదాసు నాగయ్య కుటుంబానికి చేయూతగా మీకు తోచిన ఆర్థిక సాయంను అందించి దిలీప్ ప్రాణ రక్షణలో భాగస్వాములు అవ్వాలని కోరుకుం టున్నా. రోజువారిలో ఎన్నో ఖర్చులు పెడుతూ ఉంటాం. ఒక్క నిమిషం ఆలోచించి ఒక నిండు ప్రాణాన్ని కాపాడేందుకు ఆర్థిక సాయం చేయాలని ఆశిస్తున్న నా పరిచయస్తులను కలిసి మాదాసు దిలీప్ ఆరోగ్య పరిస్థితి ని వారికి వివరిస్తూన్న స్పందించి ఆర్థిక చేయూత నిస్తున్నందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు.

# 10 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి..)

104 కిలోమీటర్ల కెనాల్ ను 97% పూర్తి అయిందని కేవలం మూడు శాతం లైనింగ్ పనులు మాత్రమే పెండింగ్లో ఉన్నవని అవి కూడా ఈ సీజన్ తర్వాత పూర్తి చేస్తామని తెలిపారు. గోదావరి జలాలతో ఈ మూడు పంప్ హౌస్ లను వినియోగించుకోవడంతో పాటు నాగార్జునసాగర్ ఆయకట్టు కి మీడియం ప్రాజెక్టులు అయినా వైరా లంక సాగర్ కు ఈ సంవత్సరం గోదావరి జలాలను తరలిస్తామని తెలిపారు. వచ్చే సీజన్ నాటికి యాతలకుంట టర్నల్ పనులు పూర్తి చేసి సత్తుపల్లి నియోజకవర్గంలో పాటు అశ్వరావుపేట నియోజకవర్గానికి కూడా నీరు అందిస్తామని తెలిపారు. 7800 కోట్ల రూపాయల ఖర్చుతో పంప్ హౌస్ నిర్మాణం చేపట్టామని వీటిని వినియోగం లోనికి తేవడం తో పాటు జూలూరు పాడు టర్నల్ పనులు పూర్తి చేసి గోదావరి జలాలను పాలేరు కు చేరుస్తామని తెలిపారు. అక్కడ మున్నేరు మీద ఆకేరు మీద టర్నల్ పనులు కూడా జరుగుతున్నాయని తెలిపారు. అత్యవసరం అయినా జూలూరుపాడు టర్నల్ పనులు పూర్తి చేయాలని, పది కిలోమీటర్ల ఫారెస్ట్ అనుమతి తెచ్చుకోవాలని ఆయన తెలిపారు. ఆనాడు 13,500 కోట్లతో పనులు మొదలు పెట్టామని ఇప్పటివరకు 7800 కోట్లు ఖర్చు చేశామని ఆ మంత్రి తెలిపారు. భవిష్యత్తులో ఈ పంప్ హౌస్ లను వినియోగించుకొని ఖమ్మం జిల్లాలో సుమారు 7 లక్షల ఎకరాలకు, నాగార్జునసాగర్ ఆయకట్టు మూడు లక్షల ఎకరాలకు మొత్తం పది లక్షల ఎకరాలకు సాగునీరు అందించటమే ప్రజల యొక్క కోరిక అని మంత్రి తెలిపారు. ఇల్లందు నియోజకవర్గానికి కూడా గోళ్ళ పాడు నుంచి నీరు అందించడం సాధ్యం కాలేదని, అటవీ అనుమతులు లభించకపోవడం వలన సాధ్యపడలేదని తెలిపారు. ప్రత్యేక శ్రద్ధ తీసుకొని గోదావరి జలాలను ఇల్లందు నియోజకవర్గానికి తరలిస్తామని ఆయన అన్నారు. గోదావరి పై భాగంలో ఉన్నటువంటి ప్రగల్లపల్లి ఎత్తిపోతల పథకం ద్వారా భద్రాచలం నియోజకవర్గానికి తాలిపేరు ప్రాజెక్టు ఉన్నప్పటికీ దుమ్ముగూడెం మండలంలోని 30 వేల ఎకరాలకు నీరు అందించే అవకాశం ఉన్నదని దీనిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని తెలిపారు. దీని ద్వారా అన్ని నియోజకవర్గాలకు నియోజకవర్గానికి కొత్తగా లక్ష ఎకరాల చొప్పున సేద్యం లోనికి వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. తాగునీటి పథకానికి కూడా వైరా ప్రాజెక్టు, పాలేరు ప్రాజెక్టు ఉన్నందువల్ల సాగర్ నీరు రాకపోయినా గోదావరి జలాలతో త్రాగునీరు సాగునీరు ఆ గోదావరి తల్లి ద్వారా తీర్చుకునే అవకాశం ఉందని తెలిపారు. ఇంజనీర్ పెద్దారెడ్డి గారి ఆధ్వర్యంలో ఈనెల లోనే ఈ మూడు పంప్ హౌస్ ల ట్రయల్ రన్ పూర్తి చేస్తామని దీని కోసం రాత్రింబవళ్లు శ్రమిస్తున్న అధికారులను మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ ఏ శ్రీనివాస్ రెడ్డి, సూపరిండెంట్ ఇంజనీర్ ఎస్ శ్రీనివాస్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే సురేష్ కుమార్ ఇతర ఇంజనీరింగ్ విభాగపు సిబ్బంది పాల్గొన్నారు.

# డెంగ్యూతో బాలుడు మృతి

- వైద్యుల నిర్లక్ష్యంతో వల్లేనని తల్లిదండ్రుల ఆందోళన -చేవెళ్ల పట్నం మహేందర్ రెడ్డి ఆసుపత్రిలో ఘటన

**చేవెళ్ల జులై 09(నినాదం న్యూస్):-**



వైద్యుల నిర్లక్ష్యం వల్లనే మా కుమారుడు మృతి చెందాడని, కుటుంబ సభ్యులు, బంధువులు ఆందోళనకు దిగిన ఘటన, మంగళవారం రంగారెడ్డి జిల్లా చేవెళ్ల పట్టణ కేంద్రంలోని మహేందర్ రెడ్డి ఆసుపత్రిలో చోటుచేసుకుంది. ఈ సంఘటన సంబంధించి కుటుంబ సభ్యులు బంధువులు తెలిపిన వివరాల ప్రకారం, చేవెళ్ల మండలం చన్ వెల్లి గ్రామానికి చెందిన కురువ శ్రీనివాస్ సంతోషా దంప తులకు ఇద్దరు కుమారులు మనీశ్వర్ (11) వర్షిత్ లు, నాలుగు రోజుల క్రితం మనీశ్వర్ అనారోగ్యానికి గురయ్యారని, మెరుగైన వైద్యం కోసం చేవెళ్ల పట్టణ కేంద్రంలోని పట్నం మహేందర్ రెడ్డి ఆసుపత్రిలో చేర్పించమన్నారు. వైద్యులు బాలుడు డెంగ్యూ ఫీవర్ తో చికిత్స పొందుతూ మనీస్వర్ మంగళవారం మృతి చెందారు. ఈ ఘటన విన్న కుటుంబ సభ్యులు బంధువులు గ్రామస్తులు తీవ్ర దిగ్భ్రాంతికి చెందారు. అయితే కాపాడవలసిన వైద్యులే నిర్లక్ష్యం వాయించడం పట్ల వైద్యం వికటించి బాలుడు మృతి చెందాడని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.పట్నం మహేందర్ రెడ్డి ఆసుపత్రి ముందు కుటుంబ సభ్యులు,బంధువులు వైద్యుల నిర్లక్ష్యం వల్ల బాలుడు మృతిచెందాడని ధర్నా, ఆందోళనలు చేశారు. మనీశ్వర్ మృతి చెందడంతో కుటుంబ సభ్యులు, బంధువులు తీరు పలువురిని కంటతడి పెట్టించాయి.



# భారీగా పిడిఎస్ బియ్యం స్వాధీనం



**మిర్యాలగూడ, జూలై 9 (నినాదం న్యూస్)**

మిర్యాలగూడ పట్టణం శాబునగర్లో నిందితుల నుంచి సుమారు 30 క్వింటాళ్ళ బరువున్న 72 బస్తాల బియ్యం మంగళవారం మిర్యాలగూడ ఒన్ టౌన్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారని డిఎస్పి రాజశేఖర రాజు తెలిపారు. మిర్యాలగూడ పట్టణ షాబునగర్లో నమ్మదగిన సమాచారం మేరకు, అవడారపు రాము ఇంటిని తనిఖీ చేసిన మిర్యాలగూడ- 1 టౌన్ పోలీసులకు ఇంటిలో అక్రమముగా నిల్వచేసిన సుమారు 30 క్వింటాళ్ళ బరువు కలిగిన 72 బస్తాల పిడిఎస్ బియ్యం పట్టుబడగా వెంటనే పోలీసులు పీడిఎస్ బియ్యం ను పంచనామా నిర్వహించి స్వాధీన పరుచుకొని దర్యాప్తు మొదలు పెట్టామన్నారు.

**మిర్యాలగూడ పట్టణం బంగారిగడ్డలో** ఒకరి ఇంట్లో నిల్వచేసిన 28 బస్తాలు పిడిఎస్ బియ్యాన్ని మంగళవారం ఉదయం టూ టౌన్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారని టూ టౌన్ ఇన్స్పెక్టర్ పి. నాగార్జున తెలిపారు. బియ్యాన్ని బంగారుగడ్డకు చెందిన షేక్ అమన్, మాదినేని నాగార్జున అనే ఇద్దరు వ్యక్తులు బంగారుగడ్డలో షేక్ అమన్ తన ఇంట్లో నిలువ చేసినట్లు సమాచారం రాగా, మిర్యాలగూడ టూ టౌన్ పోలీసులు దాడి చేసి పిడిఎస్ ఒకొక్క బస్తా 40కిలోలున్న 28 బస్తాల బియ్యాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.



# హాస్టళల్లో పౌష్టికాహారం అందించాలి : ఎస్ఎఫ్ఐ

**పాలేరు జూలై 9(నినాదం న్యూస్)**

ప్రభుత్వ పాఠశాలలు, హాస్టల్స్‌లో విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి ఎన్ హరీష్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు హాస్టల్స్లో నెలకొన్న అనేక సమస్యలు విద్యార్థులు పడుతున్న ఇబ్బందులపై సర్వే నిర్వహించినట్లు తెలిపారు. మండలంలోని అనేక పాఠశాలలు, హాస్టల్స్‌లో విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారాన్ని అందించడం లేదన్నారు. సంబంధిత మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు తక్షణమే స్పందించి సివిల్ సప్లై అధికారులతో సమన్వయం చేసుకొని పాఠశాలలు, హాస్టల్స్ కు నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేయాలని, మధ్యాహ్న భోజనానికి నిధులు పెంచాలని, మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించాలని డిమాండ్ చేశారు. పాఠశాలల్లో కనీస సదుపాయాలైన మంచినీరు, మరుగు దొడ్లు, విద్యుత్తు, ఫ్యాన్లు వంటి సౌకర్యాలను కల్పించాలని, విద్యార్థులకు పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు డివిజన్ కమిటీ సభ్యుడు షేక్ మౌలానా, అరవింద్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.



### ప్రజలఇబ్బందులు చూడలేక

# సొంత డబ్బులతో రోడ్డు మరమ్మతులు

-మాజీ సర్పంచ్ రామచంద్రయ్య గౌడ్



**చేవెళ్ల జూలై 09 (నినాదం న్యూస్):**

గ్రామస్తులు రైతులు,ఇతర గ్రామాల ప్రజలకు రాకపోకలకు అంతరాయంగా ఉన్న వాగులో గుమ్ములు వేయించి, అభివృద్ధిలో నేను సైతం అంటూ రావులపల్లి గ్రామ మాజీ సర్పంచ్ రామచంద్రయ్య గౌడ్ సొంత డబ్బులతో మరమ్మతులు చేయించాడు. మంగళవారం రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలంలోని రావులపల్లి గ్రామ ప్రజలు రైతులు విన్నపం మేరకు సొంత డబ్బులతో రోడ్డు మరమతులు చేయించారు. రాకపోకలకు ఇబ్బందిగా ఉన్న రావులపల్లి నుండి 'ఎలుకగూడెం వెళ్లేందుకు అంతరాయం కలిగిస్తున్న ముసలమ్మ వాగులో గుమ్ములు వేయించి, ఇరువైపులా కాంక్రీట్ తో దిమ్మలు కట్టించారు. రావులపల్లి నుండి' ఎలుక గూడెం, 'పెద్ద మంగళారం 'మొయినాబాద్' వెళ్లే గ్రామ 'ప్రజలకు రైతులకు' ఇతర గ్రామాల నుంచి వచ్చే వారికి రాకపోకడలకు ఇలాంటి సమస్య లేకుండా, రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లను తొలగించారు. మ్యాడిమాల గ్రామం నుంచి రావులపల్లి కుర్దు వరకు, రోడ్డు దెబ్బతిన్నందున, ఆర్టీసీ బస్సు స్కూల్ బస్సులు, ఇతర వాహనాలు వెళ్లడానికి చాలా ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఈ రోడ్డును మరమ్మతులు చేయించడం వల్ల ఆర్టీసీ బస్సులు , స్కూల్ బస్సులు ఇతర వాహనాలు ప్రయాణం సజావుగా జరగడానికి, వలు కలిగింది. రైతులు గ్రామ ప్రజలు విన్నపం మేరకు, ముందుకు వచ్చి సొంత డబ్బులతో రోడ్డు మరమ్మతులు చేయించిన మాజీ సర్పంచ్ రామ చంద్రయ్య గౌడ్,కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో రావులపల్లి పిఎసిఎస్ డైరెక్టర్ కేసారం నరేందర్ మాజీ ఉప సర్పంచ్ నాగిరెడ్డి వార్డు మెంబర్లు కావలి సత్యనారాయణ బుద్దానోళ్ల కుమార్ హనుమంత్ రెడ్డి జైపాల్ రెడ్డి ఇతర గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# సమస్యలు పరిష్కరించాలి

### కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి

**అల్వాల్, జులై 9 (నినాదం న్యూస్)**

అల్వాల్ డివిజన్లోని సమస్యలను పరిష్కరించాలని కార్పోరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి కొత్తగా వచ్చిన జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్‌కు వినతి పత్రం అందజేశారు. ముఖ్యంగా బాక్స్ డ్రైన్ పనులు సీసీ రోడ్లో డివిజన్లోని పెండింగ్ పనులను పూర్తి చేయాలని ఆమె వినతి పత్రంలో కోరారు.

# రాయల నియామకంపట్ల బోయిన వేణు హర్షం

**పాలేరు జూలై 9 (నినాదం న్యూస్)**



రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్గా రాయల నాగేశ్వరరావు నియామక పత్రం ఉత్తర్వులు అందుకున్న రాయలకు జిల్లా ఓబీసీ వైస్ చైర్మన్ బోయిన వేణు మంగళవారం ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. పాలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి గత 10 సంవత్సరాలుగా కష్టపడి గుర్తింపు పొందిన రాయలకు రాష్ట్రస్థాయిలో పదవి ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రస్థాయిలో గిడ్డంగుల సంస్థ పదవికి వన్నె తేవాలని ఆయన ఆకాంక్షించారు.

# బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడి హంతకులను కఠినంగా శిక్షించాలి

### అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకుడు చెప్యాల ప్రకాష్

**భీమదేవరపల్లి జూలై 9 (నినాదం న్యూస్)**

తమిళనాడు రాష్ట్ర బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షుడు ఆర్మ్ స్ట్రాంగ్ హత్య నిందితులను కఠినంగా శిక్షించాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ అన్నారు. మంగళవారం రోజు హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో విలేకరులతో మాట్లాడుతూ బలహీన వర్గాల కు రాజ్యాధికారమే లక్ష్యంగా పోరాడుతున్న నాయకుడు ఆర్మ్ స్ట్రాంగ్‌ను హత్య చేయడం దుర్మార్గమైన చర్యగా భావిస్తున్నట్టు తెలిపారు. దేశవ్యాప్తంగా బీఎస్పీ రాష్ట్ర నాయకుడు హత్యను బహుజన సమాజం ఖండిస్తున్నట్టు తెలిపారు. ఈ కేసును సిబిఐకి అప్పగించి నిందితులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ యూసఫ్, మాడుగుల జయపాల్, వేముల జగదీష్, గిరిమల చంద్రమౌళి, గంగారపు రవి తదితరులు పాల్గొన్నారు.



# లక్ష్యాల మేరకు మొక్కలు నాటాలి

## జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి



**నల్గొండ బ్యూరో,జూలై 9 (నినాదం న్యూస్ )**

వనమహోత్సవం కింద ఆయా శాఖలకు నిర్దేశించిన లక్ష్యాల ప్రకారం మొక్కలు నాటడాన్ని పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం నాడు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతి కుమారి వివిధ అంశాలపై హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో సమీక్షిస్తూ వన మహోత్సవం కింద నాటాల్సిన మొక్కలపై ఇదివరకే ఆయా శాఖల వారీగా లక్ష్యాలను నిర్దేశించడం జరిగిందని, మొక్కలు నాటడంతో పాటు ,వాటిని సంరక్షించాలని, నాటిన ప్రతి మొక్క జియో ట్యాగింగ్ చేయాలని ఆదేశించారు. ఈ విషయంలో ఎలాంటి తేడా లేకుండా చూసుకోవాలి అన్నారు .బదిలీలపై ఆయన మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వ ఆదేశాల మేరకు షెడ్యూల్ ప్రకారం బదిలీలు పూర్తి చేయాలని అన్నారు. క్షేత్రస్థాయిలో ఆశ, అంగన్వాడి ,తదితర తనిఖీలు నిర్వహించి నివేదికల సమర్పించాలని ఆదేశించారు .

అంతకుముందు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంత్ కుమారి జిల్లా కలెక్టర్ తో వీడియో కాన్ఫెరెన్స్ ద్వారా మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయాలని, ప్రభుత్వ లక్ష్యాలను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదేశించారు.రాష్ట్రవ్యాప్తంగా 20 కోట్లకు పైగా మొక్కలు నాటే లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని, జిల్లాల వారీగా కేటాయించిన లక్ష్యాలను సాధించాలని, గ్రామాలకు అవసరమైన మొక్కలను, అందులో పెద్ద మొక్కలను నాటాలని, ప్రతి మొక్కను జియో టాగ్ చేయాలని సూచించారు.ఆడబిడ్డలను ఆర్థికంగా శక్తిమంతులను చేసి వారిని కోటీశ్వరులను చేయడమే మహిళా శక్తి పథకం ముఖ్య ఉద్దేశమని, ఈ పథకాన్ని జిల్లాలలో దిగ్విజయంగా నెరవేర్చాలని సూచించారు. స్వయం సహాయ సంఘాల ద్వారా పలు రకాల సూక్ష్మ పరిశ్రమలు, వ్యాపారాలను ప్రోత్సహించి సంఘాలలో సభ్యులుగా ఉన్న మహిళల ఆర్థిక స్వావలంబనకు సహకరించడం, మహిళల సామాజిక భద్రత కోణంలో సంఘాలను బలోపేతం చేయడం మహిళా శక్తి పథకం ప్రధాన ఉద్దేశాలని, సూక్ష్మ తరహా పరిశ్రమలను గుర్తించి సంఘాలను ప్రోత్సహించడం, మహిళలు తమ నైపుణ్యాలకు తగ్గ ఉత్పత్తులను ఎంచుకుని, ఆ ఉత్పత్తులకు అవసరమైన నైపుణ్యాన్ని అందించడం, ఉత్పత్తికి అవసరమైన ఆర్థిక సహకారం కోసం బ్యాంక్ లింకేజీల సదుపాయం కల్పించడం, ఉత్పత్తి అయిన సరుకులు మార్కెటింగ్ కు అవసరమైన ప్రణాళికలు, సహకారం అందివ్వడం మహిళాశక్తి పథకంలో భాగమని, 16 రకాల జీవనోపాదులు ఇందులో భాగమని, ఈ పథకాన్ని జిల్లాలో దిగ్విజయంగా అమలు చేసి ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చాలని, జిల్లా, మండల మహిళా సమాఖ్యలతో సమావేశాలు ఏర్పాటు చేసుకొని యాక్షన్ ప్లాన్ తో వర్క్ షాప్ లు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. తెలిపారు.

సీజనల్ వ్యాధుల పై ఆమె సమీక్షిస్తూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమతంగా ఉండాలని, సంక్షేమ హాస్టళ్లు, పాఠశాలల్లో పారిశుధ్యం ముఖ్యమని, కిచెన్, టాయిలెట్స్ పరిశుభ్రంగా ఉండాలని, నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, డెంగీ, మలేరియా, అతిసారా వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, ఆశా, ఎ.ఎన్. ఎం. సిబ్బంది క్షేత్ర స్థాయిలో క్రియాశీలకంగా ఉండాలని, ఆరోగ్య కేంద్రాలలో మందులు అందుబాటులో ఉండాలని సూచించారు. వ్యవసాయ రంగం కు సంబంధించి ఎరువులకు ఎలాంటి కృత్రిమ కొరత లేకుండా చూడాలని, రైతు భరోసా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, రైతు నేస్తం ప్రోగ్రాముల ద్వారా రైతులకు కావలసిన సలహాలు, నూతన సాగు విధానాలపై ప్రోత్సాహక కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన పనులలో పూర్తి కాని పనులను వెంటనే చేయాలని తెలిపారు. టీచర్ల బదిలీలు విజయవంతంగా జరిపిన విధంగానే ఉద్యోగుల బదిలీలు నిబంధనలను పాటిస్తూ ఈనెల 20లోగా ముగించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు శ్రీనివాస్, పూర్ణచంద్ర, డిఆర్ఓ రాజ్యలక్ష్మి, జిల్లా పరిషత్ సిఈఓ ప్రేమ కరణ్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్, డిపిఓ మురళి, డిఎంహెచ్ఓ. డా. కళ్యాణ చక్రవర్తి, ఐసిడిఎస్ పీడీ సక్కుబాయి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

# ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి

**జమ్మికుంట, జూలై 9 (నినాదం న్యూస్)**

మండలంలో నెలకొన్న ప్రజా సమస్యలు పరిష్కరించాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు వాగ్దానాలు నెరవేర్చాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం రోజున స్థానిక తాహసిల్దార్ కార్యాలయం ముందు మోకాళ్లపై నిరసన వ్యక్తం చేస్తూ ధర్నా నిర్వహించి అనంతరం తాహసిల్దార్ కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ మండలంలో ఉన్న ప్రభుత్వ భూములను కాపాడాలని పేద ప్రజలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.మహాలక్ష్మి పథకంలో భాగంగా 18 సంవత్సరాల నుండి ప్రతి మహిళకు నెలకు 2500 రూపాయలు ప్రకటించి ఇవ్వాలన్నారు.

ఖరీఫ్ సీజన్ ప్రారంభమై నెల గడుస్తున్నప్పటికీ పెట్టుబడి సాయం అన్నదాతకు అందలేదు. వెంటనే రైతు భరోసా పథకం ద్వారా ఖరీఫ్ సీజన్ గాను ఎకరానికి 7500 రైతుల అకౌంట్లో వేయాలన్నారు. వ్యవసాయ కూలీలకు 12000వేలు,కౌలు రైతులకు 15000వేలు నేరుగా అకౌంట్లో వేయాలన్నారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి, ప్రతి రైతుకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రుణాలు మంజూరు చేయాలని,ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ నిర్ణీత గడువు లోగా చేయాలన్నారు.



ఎవరికి కేటాయించకుండా నిరుపయోగంగా ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన పేదలకు పంపిణీ చేయాలన్నారు.ఇంటి స్థలం లేని వారికి 200 గజాల స్థలాన్ని కేటాయించి,ఇంటి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షలు, కేంద్ర ప్రభుత్వం 10 లక్షలు ఇవ్వాలన్నారు. యువతకు నిరుద్యోగ భృతి నెలకు 3116 ప్రతి నిరుద్యోగి అకౌంట్లో వేయాలన్నారు. ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదలచేసి, అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్న హామీని నిలబెట్టుకోవాలన్నారు. తెలంగాణ ఏర్పడ్డ నాటినుండి నేటి వరకు కొత్తగా ఒక్క రేషన్ కార్డు కూడా ఈ రాష్ట్రంలో ఇవ్వలేదని, లక్షలాది కుటుంబాలు ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక పథకాలకు దూరమవుతున్నారన్నారు. వెంటనే రేషన్ కార్డులు మంజూరు చేయాలన్నారు. పెండింగ్ లో ఉన్న విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్, ఉపకార వేతనాలు వెంటనే విడుదల చేయాలన్నారు. రైతులు పండించిన అన్ని రకాల పంటలకు క్వింటాల్కు బోనస్ 500 ప్రకటించి అమలు చేయాలాన్నారు. ఆన్లైన్ ఇబ్బందులతో గృహజ్యోతి పథకానికి అర్హులు కానీ వారందరికీ గృహ జ్యోతి పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ధరణి భూ సమస్యలు వెంటనే పరిష్కరించాలని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి, ప్రభుత్వ ఆసుపత్రుల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని, ప్రైవేట్ హాస్పిటల్లో దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు, వాగ్దానాలన్నీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం అశోక్, నాయకులు చెలుపూ రి రాములు, దండిగారి సతీష్, వడ్లూరి కిషోర్, జక్కుల రమేష్, రావుల ఓదెలు, కన్నం సదానందం, సిరికొండ పోచయ్య, రాజు, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

---



# పర్యావరణ పరిరక్షణకు ముందుకు రావాలి

## - ఈఎంహెచ్వో మంజుల

**అల్వాల్, జూలై 9 (నినాదం న్యూస్)**

అల్వాల్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలో పారిశుద్ధ సిబ్బంది సహకారంతో డివిజన్లలోని వార్డ్ కార్యాలయంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. తగనంతరం ఏ ఎమ్ హెచ్ ఓ మంజుల మాట్లాడుతూ పరివరణ పరిరక్షణకు అందరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఎస్ఎఫ్ఐ సిబ్బంది వెంకటేష్. భాస్కర్. పారిశుద్ధ్య తోటి పరిశుద్ధ సహకారంతో వార్డ్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ప్రజలు వారి వారి ఇంటి పరిసరాలు ప్రాంతాలలో మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ప్రజల సహకారం ఉంటేనే ఎలాంటి కార్యక్రమమైనా విజయవంతమైతుందని అన్నారు. ఎంత కష్టపడి సిబ్బంది కేటాయించిన ప్రాంతాలను శు భ్రపరుస్తున్నారన్నారు. పరిసరాల పరిశుభ్రత ముందుకు రావాలన్నారు.

# కాగజ్ నగర్ పట్టణంలో మెగా కంటి వైద్య శిబిరం

**కాగజ్ నగర్ జులై 9 నినాదం న్యూస్**

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలో స్థానిక విశ్రాంత ఉద్యోగుల భవనం నందు విశ్రాంత ఉద్యోగుల యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం మెగా కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కంటి వైద్య శిబిరంలో రిటైర్మెంట్ ఉద్యోగులు ఆరోగ్యశ్రీ కార్డు కలిగిన వారు హాజరై కంటి పరీక్షలు చేపించుకున్నారు. శరత్ మాక్స్ విజన్ ఐ హాస్పిటల్, హన్మకొండ నుండి ప్రత్యేక బృందం వచ్చి కంటి పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంటి వైద్య నిపుణులు హంసల్ ,నవీన్ పాల్గొని పరీక్షల నిర్వహించి అవసరమైన వారిని శస్త్ర చికిత్సకు రెఫర్ చేశారు. వారు మాట్లాడుతూ హెల్త్ కార్డు ఉన్నవారు మరియు ఆరోగ్యశ్రీ కార్డు ఉన్నవారు ఆరోగ్య శ్రీ కింద వచ్చేటటువంటి ఆపరేషన్ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు యం.జయదేవ్ అబ్రహాం, ఉపాధ్యక్షులు భావనలపల్లి నరసయ్య, కార్యదర్శి శివప్రసాద్, సునీల్,అన్వర్ అహెమద్,కె.నర్సయ్య విశ్రాంతఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను పరిష్కరించాలి : సిపిఎం

**చొప్పదండి జులై 9(నినాదం న్యూస్)**

ప్రజా సమస్యలను పరిష్కరించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యు. శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలను పరిష్కరించాలని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ మంగళవారం నాడు చొప్పదండి మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ జక్కని నరేందర్‌కు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, మండల సిఐటియు నాయకులతో కలిసి వినతి పత్రాన్ని అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు మహాలక్ష్మి పథకంలో 2500 ఇవ్వాలని, నిరుద్యోగ భృతి 3116 రూపాయలు, ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ను విడుదల చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం అందించే పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ నాయకులు పి. కొమురయ్య, ఎం. కనకయ్య, జి. కుమార్ హమాలీ సంఘం నాయకులు పాల్గొన్నారు.



## సీనియర్ సిటిజను యాదగిరి మరణం తీరనిలోటు



**కాగజ్ నగర్ జులై 9 (నినాదం న్యూస్)** కొమరం భీం జిల్లా కాగజ్ నగర్ సీనియర్ సిటిజన్ , మాజీ %ాజూఎ% కార్మిక నాయకులు వొల్లాల యాదగిరి సోమవారం అనారోగ్యంతో ఆకస్మికంగా మరణించారు వారి మరణందిగ్భ్రాంతి కలిగించిందని, వారు లేని లోటు తీరని తెలంగాణ రాష్ట్ర ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్, రాష్ట్ర అధ్యక్షులు పి. నరసింహారావు ,కార్యదర్శి మార్త సత్యనారాయణ, కుమ్రంభీం జిల్లా నాయకులు లికలికోట రమణయ్యలి, నారాయణ, యెల్ల గౌడు, వాహాబు, నాగేశ్వర్ రావు,కోటేశ్వర రావు గార్లు విచారం వ్యక్తం చేసి,వారి ఆత్మకు శాంతి చేకూరాలని ,కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతిని వ్యక్తం చేశారు .

## రాష్ట్ర మంత్రి సీతక్క జన్మదిన సందర్భంగా పండ్ల పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు



**కాగజ్ నగర్ జులై 9 (నినాదం న్యూస్)** :తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ,రూరల్ డెవలప్మెంట్ గిరిజన సంక్షేమ శాఖ .మంత్రి,ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీ మతి దనసరి అనసూయ (సీతక్క) జన్మదిన సందర్భంగా మంగళవారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ఆదేశాలతో కాగజ్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ కౌన్సిలర్ షబ్బీర్ హుస్సేన్,నాయకులు రాణా ప్రతాప్ సింగ్ మరియు తదితరులు.

## కల్వర్టు పైనుంచి ప్రవహిస్తున్న వరద నీరు



**కాగజ్ నగర్ జులై 9 (నినాదం న్యూస్)** కొమరం భీం జిల్లా లోని వివిధ మండలాల్లో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి వరద వరద నీరు కల్వర్టులపై ప్రవహించడంతో ఆయా గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. సిర్పూర్ (టి) మండల కేంద్రం నుండి మాలిని వెళ్లే రహదారిపై చిలపల్లి గ్రామ సమీపంలో నిర్మించిన కల్వర్టుపై ప్రవహిస్తున్న వర్షం నీరు. కురుస్తున్న వర్షాలతో చెక్ డాం తెగిపోయింది. కల్వర్టుపై వాగు అధికంగా ప్రవహిస్తుండడంతో రాకపోకలు నిలిచిపోయాయి. ఈ కల్వర్టు గత కొన్ని నెలల క్రితమే నిర్మించారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్‌ని కలిసిన గూడూరు శ్రీనివాస్ రెడ్డి

**జమ్మికుంట, జులై 9 (నినాదం న్యూస్):** బీజేపీ జమ్మికుంట మండల మాజీ అధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్ రెడ్డి బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావుతో కలిసి మంగళవారం కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ని కరీంనగర్ లోని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా కేంద్రమంత్రి బండి సంజయ్ పార్టీ పటిష్టత కోసం కష్టపడి పని చేయాలని రాబోయే రోజుల్లో తెలంగాణలో బిజెపి దే అధికారం అని,దానికి అనుగుణంగా ఇప్పటినుండే కష్టపడాలని సూచించారని గూడూరు శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో సాయి భోజన్ అన్నదానం

**బెల్లంపల్లి జులై 9 (నినాదం న్యూస్)** బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం సనాతన ధర్మ బాయిజమ్మ సాయిభక్తి ప్రచార ధార్మిక సేవాట్రస్టు ఆధ్వర్యంలో దాతలు గుండారపు చక్రపాణి లలిత,వేణు,వంక సుమన్,శ్రీవిద్య,కాడపాక మహేందర్‌ల సహకారంతో గర్భిణులకు బాలింతలకు,రోగులకు,అన్నార్తులకు సాయి భోజన్ ద్వారా అన్నదానం చేసినట్లు ట్రస్టు వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్,రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని, గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తు బాయిజమ్మ సాయి సేవా ట్రస్టు వారికి,దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్టు కొనసాగుతుందని, మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్‌లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు జేరిపోతుల



చంద్రకళ, సేవకులు ఈగురపు భాస్కర్, కాడపాక మహేందర్, పోతురాజుల తిరుపతి,ఆరుట్ల మౌనిక, ఎస్ డి షాహిన్,కోదాటి మల్లేష్,ఉయ్యాల సమ్మయ్య,ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అధ్వానంగా జమ్మికుంట గుంపుల రహదారి

**- నరకయాతన పడుతున్న వాహనదారులు - పట్టించుకోని ప్రజా ప్రతినిధులు అధికారులు**

**- వర్షాకాలం వచ్చిందంటే భయపడుతున్న ప్రజలు - బాగు చేయాలని జమ్మికుంట, ఓదెల మండలాల ప్రజల విజ్ఞప్తి**

**జమ్మికుంట, జులై 9 (నినాదం న్యూస్):** జమ్మికుంట నుండి ఓదెల మండలం గుంపుల మీదుగా పొత్కపల్లి కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రాలకు వెళ్లే రహదారి అధ్వానంగా మారి వాహనదారులకు నరకం చూపిస్తున్నది. ప్రతి నిత్యం పెద్దపల్లి జిల్లా నుండి జమ్మికుంట పట్ట ణానికి వందలాది వాహనాలు వేలాది మంది ప్రయాణికులు ప్రయాణం చేస్తుంటారు. ముఖ్యం గా జమ్మికుంట మండల పరిసర ప్రాంత ప్రజలు ప్రతినిత్యం మండల కేంద్రానికి ఏదో ఒక పనిమీద రావడం జరుగుతుంది. కరీంనగర్ జిల్లాలోని అతిపెద్ద పట్టణంగా వ్యాపార కేంద్రంగా జమ్మికుంటకు పేరు ఉన్నది. ఇక్కడ అతిపెద్ద వ్యవసాయ మార్కెట్ ఉండడం రైల్వే స్టేషన్ ఉండడంతో ప్రజలు ప్రతినిత్యం ఇక్కడికి రాకపోకలు సాగిస్తుంటారు. అలాగే ఇక్కడ నుండి ఓదెల మండలం కాల్వ శ్రీరాంపూర్ మండలానికి ప్రతినిత్యం ప్రభుత్వ ఉద్యోగులు తమ విధి నిర్వహణ కొరకు ఈ దారి గుండా ప్రయాణం చేస్తారు. వర్షాకాలం వచ్చిందంటే ఆ రోడ్డుపై ఉన్న గుంతల్లో నీరు నిల్వ ఉండి వాహ నదారులకు ఏర్పడక ప్రమాదాలు జరిగి ఘట నలు చాలా ఉన్నాయి. కొన్ని కొన్ని ప్రమాదాలలో మనుషులు చనిపోయిన సంఘటనలు కూడా ఉన్నాయి. ప్రతిరోజు పొత్కపల్లి కాల్వ శ్రీరాం పూర్ గుంపుల గ్రామాల నుండి విద్యార్థులు ప్రజలు జమ్మికుంట పట్టణానికి వస్తూ పోతూ ఉంటారు. ఈ రహదారిపై ప్రయాణం చేయా లంటే ఇబ్బంది కరంగా ఉందని ముఖ్యంగా ఏదైనా ప్రమాదం జరిగితే అంబులెన్స్ వెళ్లడానికి కూడా అవస్థలు పడాల్సిన పరిస్థితి ఇక్కడ కనబ డుతుంది. ప్రమాదాలు జరిగితే రోజు ప్రాణాలు గాలిలో కలిసిపోయే పరిస్థితిలో కనబడు



తున్నాయి. గతంలో ఈ రహదారి గుండా ఇసుక లారీలు వెళ్లడం వల్ల దారి పరిస్థితి ఇలాగ ఉందని ప్రస్తుతం ఇసుక లారీలు బంద్ అయినప్పటికీ రోడ్డు మాత్రం బాగుపడలేదని వెంటనే అధికారులు స్పందించి రోడ్డు ను బాగు చేసి ప్రయాణికులను కాపాడాల్సిన బాధ్యత తీసుకోవాలని రెండు మండలాల ప్రజలు కోరుతున్నారు.

# సుడా చైర్మన్ పదవి చేపట్టిన కోమటిరెడ్డి మొక్కుతీర్చుకున్న నాయకుడు

**కరీంనగర్, జులై 9(నినాదం న్యూస్):** కోమటిరెడ్డి నరేందర్ రెడ్డికి సుడా చైర్మన్ పదవి రావాలని పదవి చేపట్టిన వెంటనే గోదాంగడ్డ ప్రసన్నాంజనేయ దేవాలయంలో నూటాఒక్క కొబ్బరి కాయలు కొడుతానని పదిహేనవ డివిజన్ అధ్యక్షుడు కొట్టె ప్రభాకర్ మొక్కు కున్నాడు. నరేందర్ రెడ్డి సోమవారం సుడా చైర్మన్ పదవి చేపట్టిన సందర్భంగా కొట్టె ప్రభాకర్ నూటాఒక్క కొబ్బరి కాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నాడు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు శ్రీకాంత్ యాదవ్, పున్న అనిల్,జ్యోతి రెడ్డి,శ్రవణ్ నాయక్,పొరండ్ల రమేష్,దన్న సింగ్,పెద్దిగారి తిరుపతి,గంగుల దిలీప్, ముల్కల కవిత,భరత్,కీర్తి కుమార్,యొన,తదితరులు పాల్గొన్నారు.



# డివైడర్‌ను ఢీకొట్టిన కారు : ఒకరికి స్వల్ప గాయాలు

**బెల్లంపల్లి జులై 9 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా తాండూరు మండలంలోని రేపల్లెవాడ గ్రామం సమీపంలో కారు డివైడర్ ను ఢీకొట్టిన సంఘటనలో ఒకరికి స్వల్ప గాయాలయ్యాయి.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం చంద్రపూర్ నుండి హైదరాబాద్ వెళు తున్న కారు వేగంగా వచ్చి డివైడర్ ను ఢీకొట్టడంతో కారులోని బెలూన్స్ ఓపెన్ అయ్యాయని,కారు మూడు పల్టీలు కొడుతు సమీపంలోని పాఠశాల వద్ద రోడ్డు పక్కన పడిపోయిందని తెలిపారు.కాగా కారులో నలుగురు వ్యక్తులు ఉన్నారని,ఈ రోడ్డు ప్రమాదంలో ఎవరికి ఏం కాలేదని,ఒకరికి స్వల్ప గాయాలు

అయ్యాయని,గాయపడ్డ వారిని స్థానికులు తాండూరు ఐబి లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.ప్రమాద విషయం తెలుసుకున్న తాండూరు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.



## ఉద్యోగి ప్రమోషన్ కొరకు లంచం అడిగిన సహా ఉద్యోగి



**కరీంనగర్, జులై 9(నినాదం న్యూస్):** జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య అధికారి నన్ను ఆదుకొని నా యొక్క ప్రమోషన్ వచ్చేవిదంగా చూడలని, హెల్త్ సూపర్ వైజార్ పని చేస్తున్నా పొన్న రాజకుమారి ఆవేదన వ్యక్తం చేశారు.వివరాలోకి వెళ్ళితే మంగళవారం రోజున ప్రెస్ భవన్ లో పొన్న రాజకుమారి విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ,నేను కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలో గల ప్రాధామిక ఆరోగ్య కేంద్రములో హెల్త్ సంపర్ వైజరుగా పనిచేయు చున్నాను 12 సంవత్స రాలనుండి ఉద్యోగం చేస్తున్నారు.ఆమె పని, చేసె ఆఫీస్ లోనే వేధింపులు ఎక్కువైనవి ఈ సంవత్సరం ఆగస్టు నెలలో వచ్చే ప్రమోషన్ కొరకు, ఆమె తోటి ఉద్యోగి సీనియర్ అసిస్టెంట్ అయిన షామీర్ రాజకుమారిని 15000 వేల లంచం డిమాండ్ చేయడం. దానితో ఆమె అంత మొత్తం ఇవ్వలేను అనడం తొ ఆమెకు రావలిసిన ప్రమోషన్ జూనియర్స్ కు వచ్చినవి దానితో ఆమె ప్రమోషన్ అగిందని ఆవేదన వ్యక్తం చేశారు.నేను భర్త చని పోయి నా కుటుంబం బాధలతో వున్నా ఆఫీస్ లో తోటి ఉద్యోగులు మానసిక వేదనకు గురించేస్తున్నారని, విడో అని చూడకుండా లంచం. అడిగిన సీనియర్ అసిస్టెంట్ షామీర్ పై చర్యలు తీసుకొని నాకు ప్రమోషన్ వచ్చే విధంగా చూడాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, జిల్లా కలెక్టర్ కలిపించుకొని నాకు న్యాయం చేయాలని కోరారు.

## దరఖాస్తు చేసుకున్న బీసీ విద్యార్థులందరికి సీట్లు కేటాయించాలి



**కరీంనగర్, జులై 9(నినాదం న్యూస్ )**ప్రభుత్వ బీసీ కళాశాల వసతి గృహాల్లో దరఖాస్తు చేసుకున్న బీసీ విద్యార్థులందరికీ సీట్లు కేటాయించాలనీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేశిపెద్ది శ్రీధర్ రాజు ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ మరియు రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్‌కి రాష్ట్ర సచివాలయం లో వినతి పత్రం సమర్పించారు.ఈ సంద ర్భంగా వారు మంత్రి గారికి బీసీ విద్యార్థుల సమస్యలపై వివరిస్తూ కరీం నగర్ జిల్లాలోనీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశం పొందిన విద్యార్థులకు వసతి లేక సంక్షేమ వసతి గృహాల్లో సీట్లు లభించక చాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ప్రస్తుతం ఉన్న బీసీ సంక్షేమ వసతి గృహాల్లో 150 మంది విద్యార్థులకు మాత్రమే వసతి కల్పిస్తున్నారని అన్నారు. కానీ వాటి గృహాల్లో వసతి కోసం అంతకంటే మూడింతలు ఎక్కువ మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకుంటున్నారని తెలిపారు. అధిక సంఖ్యలో విద్యార్థులు దరఖాస్తు చేసుకుంటున్న దృష్ట్యా సీట్ల సంఖ్య 150 నుండి కనీసం 300 వరకు పెంచాలని విజ్ఞప్తి చేశారు.బీసీ సంక్షేమ సంఘం అఖిల పక్ష నాయకులు బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు , జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న గోరింటాకు వేడుక

**జగిత్యాల,జూలై 09(నినాదం న్యూస్):** జిల్లా కేంద్రమైన జగిత్యాల పట్టణంలోని పద్మనాయక సంక్షేమ మండలి ఆధ్వర్యంలో మంగళవారం పద్మనాయక కల్యాణ మండపంలో ఆశాడ మాసం సందర్భంగా గోరింటాకు వేడుకను మహిళలు ఘనంగా నిర్వహించారు. దాదాపు 100 మంది మహిళలు ఈ వేడుకలో పాల్గొని గోరింటాకు పెట్టుకుని సంబరాలు జరుపుకున్నారు. ఈ వేడుకల్లో మహిళలు ఉత్సహంగా పాల్గొని గోరింటాకు విశిష్టతను వివరించారు.

# వెలిశాల రాజేందర్ రావు ఒక పొలిటికల్ టూరిస్ట్

**- మీకు నన్ను విమర్శించే నైతిక అర్హత లేదు - నీలాంటి వారి బెదిరింపులు అదిరింపులకు ఎవరు బయపడరు**

**- కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధే మా ధ్యేయం - రాజేంధర్ రావు చేసిన వాఖ్యలను ఖండించిన మేయర్ సునీల్ రావు**



**కరీంనగర్, జులై 9 (నినాదం న్యూస్):** ఎన్నికల సమయంలో విహార యాత్రకు వచ్చి ప్రజలకు కనిపించే ఒక పొలిటికల్ టూరిస్ట్ వెలిశాల రాజేంధర్ రావు అని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు మండి పడ్డారు. మంగళవారం రోజు ఓ పత్రిక ప్రకటన ద్వారా మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ నియోజవర్గ ఇంచార్జ్ వెలిశాల రాజేంధర్ రావు చేసిన వాఖ్యల స్పందిస్తూ, కౌంటర్ ఇచ్చారు. ఆయన చేసిన అసత్య అరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. పొలిటికల్ టూరిస్ట్ వెలిశాల రాజేంధర్ రావు మీకు మమ్మల్ని విమర్శించే నైతిక అర్హత లేదని ధ్వజమెత్తారు. సామన్య కార్యకర్తగా ప్రజల మధ్య ప్రజల కోసం పని చేసి ప్రజల మద్దతుతో ఒక సారి మున్సిపల్ కౌన్సిలర్ గా 3 సార్లు నగరపాలక సంస్థ కార్పోరేటర్ గా, ఒక సారి మా శ్రీమతిని కార్పోరేటర్ గా 5 సంవత్సరాలు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా పని చేసిన వ్యక్తినన్నారు. గత ప్రభుత్వ పెద్దలు, పాలకవర్గం ఇచ్చిన మద్దతు ప్రజలు ఇచ్చిన అవకాశం తో గత నాలుగున్నర సంవత్సరాలుగా నగర మేయర్ గా ప్రజల మధ్య ప్రజా సంక్షేమం, నగర అభివృద్దే ద్యేయంగా పని చేస్తున్నాని తెలిపారు. ఏనాడు అవినీతి రాజకీయాలకు చోటు ఇవ్వకుండా నిజాయితిగా పని చేస్తున్న వ్యక్తినని తెలిపారు. నీలాంటి పొలిటికల్ టూరిస్టులు ఎన్ని అసత్య అరోపణలు చేసిన కరీంనగర్ ప్రజలు ఎవరు నమ్మరని కుండ బద్దలు కొట్టారు. కరీంనగర్ నగర ప్రజలకు మేము అంటే ఏంటో తెలుసని మీరు చేసిన వాఖ్యలను ఎవ్వరు నమ్మరని బదులిచ్చారు. మీలాగ ప్రభుత్వ సంస్థల వద్ద లోన్లు తీస్కోని ఇండస్ట్రీలు పెట్టి ప్రజల సొమ్ముతో ప్రభుత్వాలను ముంచిన వాళ్ళము కాదని నిప్పులు చెరి గారు. మీకు దమ్ము ధౌర్యం ఉంటే ప్రజాక్షేత్రంలో ఉండి ప్రజల కోసం పనిచేయండి కానీ చౌకబారు విమర్శలు చేసి ప్రజల దృష్టిలో ఇంకా పలుచన కావద్దని హితువు పలికారు. మాకు రాజకీయ జీవితం ప్రజలు పెట్టిన బిక్ష అని ప్రజల మద్దతుతోనే ప్రజా క్షేత్రం ప్రజల కోసం పని చేస్తున్నామని అన్నారు. మీలాంటి వారి బెదిరింపులు అదిరింపులకు భయపడేవారు ఎవ్వరు లేరనే మాట అర్థం చేస్కోవాలని మండి పడ్డారు.

# మనీష్ రెడ్డి బాధితులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయవచ్చు

**చింతపల్లి, జూలై 9 (నినాదం న్యూస్)** తాము ఇచ్చిన డబ్బులకు రెండింతలు అదనంగా ఇస్తామని ప్రజలను మోసం చేసిన మనీష్ రెడ్డి పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ. యాదయ్య తెలిపారు. గోడకొండ్ల గ్రామానికి చెందిన బండి శివ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం,2023 లో గోడకొండ్ల గ్రామానికి చెందిన నేతాల శివ అనే వ్యక్తి బండి శివ దగ్గరికి వెళ్లి గ్రామంలో "మనీ ఎంటర్ప్రైజెస్" పేరుతో 'మదిని మనీష్ రెడ్డి అనే వ్యక్తి ఒక సంస్థను పెట్టినాడని, అతని వద్ద డబ్బులు డిపాజిట్ గా పెట్టుబడి పెడితే లక్ష రూపాయలకు 25 శాతం చొప్పున నాలుగు నెలలకు ఒకసారి చొప్పున రిటర్న్ తీసుకోవచ్చని మాయమాటలు చెప్పి, చాలామంది పెట్టుబడి పెట్టి లాభాలు పొందినారని బండి శివ కు తెలియజేయగా, అతడు అది నమ్మి, దశలవారీగా అనగా సెప్టెంబర్-2023 లో 6 లక్షల రూపాయలు, అక్టోబర్-2023 లో 2 లక్షల రూపాయలు, నవంబర్ లో 1 లక్ష రూపాయలను మొత్తం తొమ్మిది లక్ష రూపాయలను మనీష్ రెడ్డి వద్ద పెట్టుబడి పెట్టినాడు. దానికి మనీష్ రెడ్డి నమ్మకం కుదిరేలా ప్రామిసరీ నోటు రాసిచ్చి, కొంత మొత్తం చెల్లించి నమ్మించినాడు. నాలుగు నెలల తర్వాత జనవరి-2024 లో అతనికి రావలసిన రిటర్న్ గురించి మనీష్ రెడ్డి ని అడగగా రెండు నెలలు వాయిదా వేసినాడు.

ఆ తర్వాత వెళ్లి అడగగా రేపు, మాపు అంటూ కాలం గడుపుతున్నాడు. దాంతో బండి శివకు అనుమానం వచ్చి అతడు మనీష్ రెడ్డి యొక్క ఇంటి వద్దకు వెళ్లి విచారించగా, అతనితోపాటుగా చాలామందిని ఇదేవిధంగా నమ్మించి వారి వద్ద నుండి పెద్ద మొత్తంలో డబ్బులు మదిని మనీష్ రెడ్డి తీసుకున్నాడని తెలుసుకొని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ విషయంలో ఇప్పటివరకు కొంతమంది బాధితుల వద్ద నుండి వివరాలను సేకరించినట్లు, ఇంకా ఎవరైనా బాధితులు ఉన్నట్లయితే పోలీసు వారిని సంప్రదించాలని ఎస్సై యాదవ్ తెలిపారు.

## జర్నలిస్టు వృత్తి పవిత్రమైనది : టియుడబ్ల్యూజె(ఐజెయూ) రాష్ట్ర కార్యదర్శి మధుగౌడ్

**వనపర్తి జిల్లా ప్రతినిధి జులై 09 (నినాదం న్యూస్):**జర్నలిస్టు వృత్తి పవిత్రమైనదనీ నిబద్ధతతో పనిచేసి జర్నలిస్టులు మానవతా విలువలు పెంపొందించుకోవాలనీ తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టు యూనియన్(టీయూడబ్ల్యూజె) రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ అన్నారు. టీయూడబ్యూజె(ఐ జెయూ) వనపర్తి జిల్లా, పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరావు అధ్యక్షతన వనపర్తి పట్టణంలోని తరుని ఫంక్షన్ హాల్ లో నూతనంగా రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన మధు గౌడ్ కు అభినందన సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహిత మధు గౌడ్ మాట్లాడుతూ.. జర్నలిస్టులు మానవీయ కోణంలో వార్తలు రాస్తే తగిన గుర్తింపు వస్తుందన్నారు. తొలిసారిగా వనపర్తి జిల్లాకు రాష్ట్ర పదవి దక్కిందని ఆ పదవికి వన్నె తెచ్చే విధంగా జర్నలిస్టులకు సేవలందిస్తూనే ఉంటానని అన్నారు. తాను రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నిక అయ్యేందుకు సహకరించిన యూనియన్ రాష్ట్ర, అధ్యక్ష కార్యదర్శులు విరహత్ అలీ, రామ్ నారాయణ లకు కృతజ్ఞతలు తెలిపారు.తాను ఉమ్మడి జిల్లా బాధ్యులుగా ఉన్నప్పటికీ మొదటి ప్రాధాన్యత వనపర్తి జిల్లాకు ఉంటుందని అన్నారు. జర్నలిస్టుల సమస్యలతో పాటు వారికి ఏ విధమైన సమస్య ఉన్న సంఘం పరంగా పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. జిల్లాలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల సహకారంతో తాను ఈ స్థాయికి ఎదిగానని ఎంత ఎదిగిన జర్నలిస్టుల సమస్యల విషయంలో రాజీ లేని పోరాటం చేస్తూనే ఉంటానని ఆయన పేర్కొన్నారు. జర్నలిస్టుల మౌలిక సదుపాయాల కల్పన కోసం తన వంతు పాత్ర పోషిస్తానని అన్నారు. వనపర్తి జర్నలిస్టుల సంఘటిత శక్తి తన పదవి అని, జర్నలిస్టులు సంకిచిత భావాన్ని వీడి పని చేయాలని అన్నారు. పొగడ్తలు విమర్శలు రెండును స్వీకరించే తత్వం తనదని ఎదుటి వ్యక్తి ఎంత విమర్శించిన నవ్వుతూ స్వీకరించి విమర్శలను మర్చిపోతూ వారితో సఖ్యత ఉండడమే తన బలమని చెప్పారు. త్వరలో ప్రెస్ అకాడమీ నుంచి జర్నలిస్టు పిల్లలకు ఉచిత విద్య అందించే జీవో రాబోతుందని ఆ పనులు వేగవంతం అవుతున్నాయనీ అన్నారు. జర్నలిస్టుల వైద్య సదుపాయం ఇళ్ల స్థలాలు తదితర సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం ఆయనను శాలువా పూలమాలలతో ఘనంగా సత్కారం చేశారు.

అదేవిధంగా ఇటీవల రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడుగా ఎన్నికైన రమేష్‌ను సన్మానించారు.సభ ప్రారంభానికి ముందు ఈనాడు, ఈటీవీ వ్యవస్థాపకులు స్వర్గీయ రామోజీరావుకు ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాగర్ కర్నూల్ జిల్లా ఇన్చార్జి శ్యామ్, వనపర్తి జిల్లా కార్యదర్శి మాధవ్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు ప్రశాంత్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రమేష్, సీనియర్ పాత్రికేయులు ఉషన్న, పౌర్ణరెడ్డి, బి.రాజు, ఖలీల్ ఎల్ల గౌడ్, సాహితీ కళావేదిక కన్వీనర్ పలుస శంకర్ గౌడ్, గంధం నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు కొంతం రాజేందర్ సీనియర్ రిపోర్టర్లు వెంకట్ గౌడ్ చిన్న రాజు కాంగ్రెస్ పార్టీ మహిళా కన్వీనర్ ధనలక్ష్మి వాల్మీకి సంఘం నాయకులు రాములు, పట్టణ, అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మణ్, ధ్యారపోగు మన్యం, జర్నలిస్ట్ నాయకులు భాస్కర్, దినేష్, కుమార్, విజయ్, నా కొండ, జిల్లా ఉర్దూ పత్రికలు, మహ్మద్ కమల్, ఎండి షఫీ,ఎండి షీరాజ్, నశిరోద్దీన్, ఎం ఏ సలాం, అబ్దుల్ వహిద్ గోపాల్ జిల్లా ఫోటో జర్నలిస్టులు ఎస్.వి రమేష్, రాము,యాదిరెడ్డి,శ్రీకాంత్ వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.